నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

ఆదివారం 15 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 15, 2023 | MEDAK | పేజీలు PAGES : 12

18 నుంచి 29 ఏండ్ల ఓటర్లు **1,09,759**

30 నుంచి 39 ఏండ్ల ఓటర్లు **1,14,469**

## యువత ఓట్లే.. కీలకం

### మెదక్ జిల్లాలో అభ్యర్థి భవిత యువ ఓటర్లపైనే..

**మెదక్ జిల్లాలో** యువజనుల ఓట్లు కీలకం కానున్నాయి. అభ్యర్థుల భవితవ్యాన్ని యువ ఓటర్లు నిర్దేశించనున్నారు. కొత్తగా ఓటుహక్కు నమోదు చేసుకున్న వారి నుంచి మొదలుకొని 39 ఏండ్ల లోపు ఉన్న వారిపై అన్నిపార్టీల అభ్యర్థులు ప్రత్యేక దృష్టిపెట్టారు. ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ల తుదిజాబితా ప్రకారం మెదక్ జిల్లాలో 4,34,275 మంది ఓటర్లు ఉండగా, అందులో యువజనులే సగానికిపైగా ఉన్నారు. 18 నుంచి 39 ఏండ్లలోపు వారు 2,24,228 మంది ఉండడం గమనార్హం. వీరితో పాటు మహిళలు సైతం నిర్ణయాత్మక పాత్ర పోషించనున్నారు. పురుష ఓటర్ల కన్నా మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. దీంతో ఆయా పార్టీ అభ్యర్థులు యువతతో పాటు మహిళలను ప్రసన్నం చేసుకోవడంపై దృష్టిసారించారు. ఇప్పటికే ఎన్నికల ఇన్‌చార్జిలను నియమించి బీఆర్ఎస్ ప్రచారంలో దూసుకుపోతున్నది. కాంగ్రెస్, బీజేపీ అధిష్టానాలు ఇంకా అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ప్రచారంలో వెనకబడి పోయాయి.

**- మెదక్, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ)**

- యువతపై ప్రత్యేక దృష్టిసారించిన అన్ని రాజకీయ పార్టీలు
- నిర్ణయాత్మక పాత్రను పోషించనున్న మహిళలు
- ఇప్పటికే ఎన్నికల ఇన్‌చార్జిలను నియమించిన బీఆర్ఎస్
- వెనుకంజ కాంగ్రెస్, బీజేపీ



8

## హుస్నాబాద్‌కు ప్రగతి ప్రదాత

### నేడు హుస్నాబాద్‌లో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ



- ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్న సీఎం.. హుస్నాబాద్ నుంచే తొలి బహిరంగ సభ
- సాయంత్రం 4 గంటలకు సభ
- ఏర్పాట్లను పర్యవేక్షించిన బోయినపల్లి వినోద్‌కుమార్, కెప్టెన్ లక్ష్మీకాంతరావు, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్
- వెయ్యి మంది పోలీసులతో భారీ బందోబస్తు
- హుస్నాబాద్ పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు: సిద్దిపేట సీపీ శ్వేత

మధ్యపేజీల్లో..

**బీఆర్ఎస్ ఎన్నికల శంఖారావాన్ని పూరించేందుకు సిద్ధమైంది.** సీఎం కేసీఆర్‌కు సెంటిమెంట్‌గా భావించే హుస్నాబాద్‌లో ఎన్నికల తొలి ప్రజా ఆశీర్వాద సభ ఆదివారం నిర్వహిస్తున్నారు. 2014, 2018 ఎన్నికల్లో ప్రజాఆశీర్వాద సభ ఇక్కడే నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ రెండుసార్లు భారీ విజయాన్ని సాధించారు. శనివారం హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, రాజ్యసభ మాజీ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి లక్షకు పైగా జనాన్ని సభకు తరలించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. అధినేత సభను విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు ఇప్పటికే సన్నాహక సమావేశాలు నిర్వహించి భారీగా జన సమీకరణ చేసేందుకు దిశానిర్దేశం చేశాయి. మరోవైపు గులాబీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తుండగా, ప్రతిపక్ష పార్టీలు కలవరపడుతున్నాయి.

**- హుస్నాబాద్, అక్టోబర్ 14**



హుస్నాబాద్‌లో సీఎం సభ కోసం ఏర్పాటు చేసిన వేదిక

## ప్రలోభాలకు గురికావద్దు

- ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి
- జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజర్షి షా
- పాపన్నపేట మండలం మల్లంపేటలోని పోలింగ్ బూత్‌ల పరిశీలన

3



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజర్షి షా

## అభివృద్ధి వైపే ప్రజలు

- పార్టీ కోసం పనిచేసేందుకు యువకులు ముందుకు రావడం అభినందనీయం
- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి
- ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు
- భారీ మెజార్టీతో గెలిపించుకుంటామంటున్న యువత

**అభివృద్ధి, సంక్షేమ పాలన చేసిన** బీఆర్ఎస్ వైపే అన్నివర్గాల ప్రజలు ఉన్నారని బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం చేగుంట మండలం కర్నాల్‌పల్లిలో వివిధ పార్టీల నుంచి 50మంది యువకులు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కోసం పనిచేసేందుకు యువకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. స్వరాష్ట్రంలో తొమ్మిదేండ్లలో ఎంతో ప్రగతిని సాధించుకొని, దేశంలోనే రాష్ట్రాన్ని నంబర్‌వన్‌గా నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి అవుతారని, తెలంగాణ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లాలన్నారు. దుబ్బాక నుంచి భారీ మెజార్టీ సాధించి సీఎం కేసీఆక్‌కు కానుకగా ఇవ్వాలని యువకులకు పిలుపునిచ్చారు.

**- చేగుంట, అక్టోబర్ 14**

3



మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు